www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 3 జనవరి 2025
5
తిరుపతి



నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి రూరల్‌లోని పాడి పేట 33/11 కె.వి. తిరుచానూరు సెక్షన్ పరిధిలో గల 11 కె.వి. బ్రాహ్మణ పట్టు, 11 కె.వి . తండ్లం , 11 కె.వి అమ్మ అగ్రోఫామ్, ఫిడర్లు మరమ్మత్తులు, 132 కె.వి. రేణిగుంట నుండి 132 కె.వి తిరుపతి వరకు ట్రాన్స్‌కో లైన్లు మరమ్మత్తులు కారణంగా 3 తేది శుక్రవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం అంతరాయం ఉంటుందని ఆపరేషన్ తిరుపతి టౌన్ డివిజన్ ఈఈ విన్నకోటి చంద్రశేఖర రావు ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణ పట్టు, పాడి పేట హౌసింగ్ కాలని , శేషాద్రి నగర్, పాతూరు, విప్పమను పట్టెడ, హరిజన వాడ, పరిసర ప్రాంతాలు వినియోగదారులందరు విద్యుత్ సరఫరాలోని అంతరాయన్ని గమనించి సహకరించాలని కోరారు.

అయ్యో.. ప్రాణాలు విలవిల..!

'ఎంఎస్ అగర్వాల్' ప్రమాద ఘటనలో...
మృతునికి రూ.25 లక్షలు నష్టపరిహారం : కలెక్టర్
యాజమాన్య నిర్లక్ష్యంపై మండిపడ్డ సిఐటియు

ప్రజాశక్తి - పెళ్లకూరు

పెళ్లకూరు మండలం పున్నెపల్లి గ్రామ సమీపంలోని అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ఘటనలో మరుగుతున్న స్టీలు ద్రవం పెల్లుబుకి కార్మికులపై పడడంతో ఒకరు మృతిచెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడి చెన్నయ్ కీలాపార్కు మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుని కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారాన్ని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ప్రకటించారు. అయితే గురువారం ఉదయం పరిశ్రమను పరిశీలించిన సిఐటియు నాయకులు యాజమాన్య నిర్లక్ష్యం వల్లనే కార్మికులు గాయపడ్డారని, ఎటువంటి రక్షణ చర్యలు కార్మికుల విషయంలో తీసుకోవడం లేదని మండిపడ్డారు. మృతుని కుటుంబానికి రూ.కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, గాయపడిన వారికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాల కాలుష్యం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

రూ.25 లక్షల నష్టపరిహారం : కలెక్టర్

అగర్వాల్ స్టీలు పరిశ్రమలో ఆరుగురిపై కరిగిన స్టీలు పడి ప్రమాదానికి గురైన వారికి చెన్నయ్ కీలాపార్కు మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో మెరుగైన చికిత్సను వైద్యులు అందిస్తున్నారని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. వీరిలో మధ్యప్రదేశ్ నిఆసి సిపాయి లాల్ (30) మృతిచెందారన్నారు. మిగిలిన వారి పరిస్థితి నిలకడగా ఉందన్నారు. సిపాయ్ లాల్ కుటుంబానికి శుక్రవారం అగర్వాల్ స్టీలు ప్లాంట్ యాజమాన్యం రూ.25 లక్షల నష్టపరిహారాన్ని అందిస్తుందన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడానికి అయ్యే ఖర్చులను యాజమాన్యం భరిస్తుందన్నారు.

స్థానికేతర కార్మికులతో శ్రమ దోపిడీ : సిఐటియు

ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమలో కార్మికుల బాధలు వర్ణనాతీతమని, స్టీలు కరిగించే పరిశ్రమలు కనీస రక్షణ చర్యలు లేవని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మండిపడ్డారు. గురువారం ఉదయం కార్మిక నేతలతో కలిసి పరిశ్రమను పరిశీలించారు. కార్మికుల కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే పరిస్థితిలో యాజమాన్యం లేదన్నారు. పిఎఫ్, ఇన్స్యూరెన్స్ తప్ప ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. ఎక్కువ గంటలు పనిచేయించుకుంటూ శ్రమ దోపిడీకి పాల్పడుతుందన్నారు. స్థానికంగా 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పినా, పది శాతం మంది కూడా లేరన్నారు. పరిశ్రమను పరిశీలించిన వారిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి రాధాకష్ణ, నాగేంద్ర, సుధాకర్ రెడ్డి, సిఐటియు స్థానిక నాయకులు ముకుంద, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలో మొత్తం 650 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే వీరంతా ఏజెన్సీల ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో వచ్చిన స్థానికేతరులే ఎక్కువగా ఉండటం గమనార్హం. బుధవారం రాత్రి 9.50 కి ఇనుప ముడిసరుకును బాయిల్డ్ చేస్తుండగా ఈ భారీ ప్రమాదం చోటు చేసుకుంది. బాయిల్ అయిన ద్రవం ఒక్కసారిగా ఎగిసిపడి కార్మికులపై పడింది. గాయపడిన వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన హెల్పర్ సోను మహ్మద్ (27), మధ్యప్రదేశ్‌వాసి క్రేన్ ఆపరేటర్ పోల్ హిట్రం విష్వర్గం (21), ఉత్తరప్రదేశ్‌కు చెందిన హెల్పర్ రవిరాజ్ బహర్ (24), ఢిల్లీకి చెందిన హెల్పర్ రానా ప్రతాప్ పటేల్ (28), ఒరిస్సాకు చెందిన స్టేషనరీ కేర్ ఆపరేటర్ మానిక్ (24) ఉన్నారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

యాజమాన్యంతో కార్మిక నేతల చర్చలు

సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే డిఎస్‌పి చెంచుబాబు, ఎంఆర్‌ఒ ద్వారకనాథ్‌రెడ్డి, ఆర్డీవో కిరణ్‌మయ్, రూరల్ సిఐ సంగమేశ్వరరావు, పెళ్లకూరు ఎస్‌ఐ నాగరాజు, ఓజిలి ఎస్‌పి స్వప్న, డివి సత్రం ఎస్‌ఐ అజయ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ప్రయాణ పా(ఫ్)ట్లు
విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

ప్రజాశక్తి - పిచ్చాటూరు

అందుబాటులో కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు అటు సత్యవేడుకో, ఇటు పుత్తూరుకో ప్రయాణించక తప్పడం లేదు. అయితే విద్యార్థుల సంఖ్యకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఫుట్‌పాత్‌లపైనే విద్యార్థులు ఉండాల్సి వస్తోంది. విద్యార్థుల ప్రాణాలతో ఆర్టీసీ చెలగాటమాడుతోంది. బస్సులో ఫుట్‌పాత్‌పైనే నిలబడి ప్రయాణిస్తున్న విద్యార్థుల ఫొటోను గురువారం ఉదయం 'ప్రజాశక్తి' 'క్లిక్' అనిపించింది. ప్రతిరోజూ ఇలాగే నిలబడే వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు వాపోయారు.

సత్యవేడు ఆర్టీసీ డిపో పరిధిలో పుత్తూరు వెళ్లేందుకు బస్సుల కొరత ఉంది. కాలేజీ టైంకు బస్సులు దొరక్కపోవడంతో విద్యార్థులు ప్రాణాపాయ స్థితిలోనే ప్రయాణం చేస్తున్నారు. ఇక విద్యార్థినుల పరిస్థితి అయితే చెప్పుకోలేని బాధ. అమ్మాయిలు, అబ్బాయిలు అనే తేడా లేకుండా బస్సుల్లో కూర్చేసే పరిస్థితి. దీంతో ఇసుకేస్తే రాలనంతగా బస్సులు కిటకిటలాడుతూ ఆ మార్గంలో వెళుతుంటాయి. పిచ్చాటూరు, నాగలాపురం, కెవిబిపురం, నింద్ర మండలాలకు చెందిన విద్యార్థులు ఉదయం 8 గంటలకు బస్సు ఎక్కితే గాని కాలేజీ టైంకు చేరుకోలేరు. వీరితో పాటు నిత్యం ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, టీచర్లు,కాలేజీ విద్యార్థులతో ఆర్టీసీ బస్సులు భద్రత లేకుండానే ఫుట్‌పాత్‌లపైనే ప్రయాణించాల్సి వస్తోంది. కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకించి అదనపు బస్సులు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కోరుతున్నారు.

అదనపు బస్సులు వేయాలి
శరవణ, పిచ్చాటూరు

మాది పిచ్చాటూరు మండలం రామగిరి గ్రామం. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్టియర్ చదువుతున్నాను. రోజూ ఉదయం కాలేజీకి వెళ్లాలంటే బస్సు ప్రయాణం చాలా ఇబ్బందిగా ఉంటోంది. ఎనిమిది గంటలకు బస్సు ఎక్కితే గానీ కళాశాల సమయానికి చేరుకోలేం. వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు నిలబడే ప్రయాణం. ఆర్టీసీలో సీటు అనేది మా విద్యార్థులకు అందని ద్రాక్ష.

అధికారులు స్పందించాలి : మునుస్వామి,
కెవిబిపురం మండలం

కెవిబిపురం మండలం మిదికుంటయ్య గ్రామం. మా అబ్బాయి రోజూ పుత్తూరు కాలేజీకి వెళ్లి వస్తాడు. రోజూ ఉదయం పిచ్చాటూరు బస్టాండ్‌కు వెళ్లి అక్కడనుంచి కళాశాలకు వెళ్లాలి. ఉదయం 8 గంటలకు పంపుతున్నాం. బస్సు ప్రయాణంలో రోజూ ఇబ్బందే. కళాశాల విద్యార్థులకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించాలి.

బస్సు సౌకర్యం కల్పించాలి : చిన్నబ్బ, నింద్ర

ప్రైవేట్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు కళాశాల వారే బస్సు సౌకర్యం కల్పిస్తారు. ఎంచక్కా కూర్చుని కాలేజీకి వెళ్లి వస్తుంటారు. మాకు అంత స్తోమత లేదు. అందుకే ప్రభుత్వ కళాశాలల్లో మా పిల్లల్ని చదివిస్తున్నాం. మా పేదరికమే మా పిల్లల్ని ఇబ్బందులకు గురిచేస్తోంది. ఎలాగైనా పిల్లల్ని చదివించుకోవాలన్న ఆశతో చాలీచాలని బస్సు సౌకర్యం ఉన్నా అలాగే మా పిల్లలు వెళ్లి వస్తున్నారు. ప్రతిరోజూ 20-25 కిలోమీటర్ల దూరం నిలబడే ప్రయాణించాల్సి ఉంటుంది.

అదనపు బస్సులు కల్పిస్తాం :
వెంకటరమణ, సత్యవేడు డిపో మేనేజర్

బస్సుల కొరత ఉన్న మాట వాస్తవమే. ప్రతిరోజూ సత్యవేడు డిపో నుంచి తిరుపతికి రోజూ 7-8.30 గంటల బధ్య బస్సు వెళుతోంది. అయినా కొరత ఉన్నందువల్ల బస్సు డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి, ఏ సమయంలో విద్యార్థులు ఎక్కువమంది ఉంటారో తెలుసుకుని తప్పకుండా అదనపు బస్సులు కల్పిస్తాం.

వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్రవ్యాప్తంగా జనవరి 3,4, తేదీలలో కలెక్టరేట్ల వద్ద వలంటీర్లు తమ సమస్యలపై ధర్నా నిర్వహించడం జరుగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే గౌరవ వేతనం 5వేల నుండి 10వేలు చేస్తామని అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, అయితే వారికి గౌరవ వేతనాన్ని నిలిపివేస్తూ విధుల్లోకి కూడా అనుమతించకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని, వీరు ఉపాధి లేక తమ కుటుంబ పోషణ భారమై వీధిన పడ్డారన్నారు. 3,4 తేదీలలో జరిగే ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు శ్రీకాళహస్తిలో జిల్లాస్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించనున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేసేందుకు అందరూ కషి చేయాలని పుత్తూరు ప్రభాకర్ రాజు అన్నారు. పట్టణంలోని ఆర్పిబిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన ప్రధానోపాధ్యాయులు, పీడీలు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వ్యక్తిగత గ్రూప్ ఉపాధ్యాయ విభాగాల కింద ప్రతి మండలం నుంచి 3 ఎగ్జిబిట్లు జిల్లా ప్రదర్శనలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ముందుగా ఏర్పాటుచేసిన కమిటీలు వారి కేటాయించిన పనులను పూర్తి చేసేందుకు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రదర్శనలో పాల్గొనేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన తాగునీరు, భోజనం సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, ఎంఈఓ లు భువనేశ్వరి, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'తల్లికి వందనం' వెంటనే వేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

తల్లికి వందనం పథకం వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తామని చేసిన నిర్ణయాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, భగత్ రవి ఓ ప్రకటనలో ఖండించారు. ప్రభుత్వ నిర్ణయం విద్యార్థుల తల్లిదండ్రుల్లో నిరాశ మిగిల్చిందన్నారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద ప్రతి యేట రూ.15వేలు చొప్పున ఇస్తామని చెప్పిన కూటమి నేతలు ఈ విద్యా సంవత్సరం ఇవ్వలేమని చేతులెత్తయడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు 45 లక్షల మంది తల్లులు 83 లక్షల మంది విద్యార్థులు నష్టపోతారని, వారి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఏమవుతుందో గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పు మరవద్దని హితవుపలికారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకుని ఈ విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులను కలుపుకుని ఆందోళనబాట పడతామని హెచ్చరించారు.

'మెప్మా'లో మరుగుదొడ్లు నిర్మించండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పట్టణ పేదరిక నిర్మూలన కేంద్రం (మెప్మా) లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో గల మెప్మా కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, కష్ణాపురం ఠాణా వద్ద గల మహిళా మార్ట్ ను గురువారం మధ్యాహ్నం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెప్మా కార్యాలయం వద్ద అపరిశుభ్రత, మహిళా మార్ట్ వద్ద లిఫ్ట్ మరమ్మత్తులు చేయకపోవడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించామని అన్నారు. లిఫ్ట్ మరమ్మతులు చేయించాలన్నారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, సూపరింటెండెంట్ సుధాకర్, శ్రీనాథ్ రెడ్డి, సిఎంఎం కృష్ణవేణి ఉన్నారు.

నేడు నారావారిపల్లిలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - రామచంద్రాపురం (తిరుపతి రూరల్)

చంద్రగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కషి చేస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఉన్నత చదువులు చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని, ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ నెరవేర్చడం కోసమే జనవరి 3న సీఎం స్వగ్రామం నారావారిపల్లెలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తుందని వివరించారు. అందులో భాగంగా సీఎం స్వగ్రామం నారావారిపల్లెలో పెద్ద ఎత్తున మెగా జాబు మేళా నిర్వహించేందుకు సమాయత్తమైనట్లు పేర్కొన్నారు. 20 బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అందులో భాగంగా సుమారు 1200 మందికి ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ కార్యక్రమం జరగనుంది అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో నారావారిపల్లి లోని టిటిడి కళ్యాణ మండపంలో మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐదవ తరగతి మొదలుకొని బీటెక్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. వివరాలకు 9160912690, 91775 08279, 90305 27060 నంబర్లను సంప్రదించాలన్నారు.

వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఈవో, జెఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు.అనంతరం అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కావున ఇందుకోసం అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. రాంబగిచా ప్రాంతంలో వాహన పార్కింగ్‌ను ఈ రోజులలో బైటకు బదిలాయించినట్లు చెప్పారు. దీనికి బదులుగా 10 బగ్గీలు, అదనపు సిబ్బంది, సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. విఐపిలు, భక్తులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి భక్తులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టీటీడీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు. భక్తులకు సూచించిన నిబంధనలు పాటిస్తూ టీటీడీకి సహకరించాలన్నారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ తిరుమల, తిరుపతిలలో వైకుంఠ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. తిరుమలలో ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించడం, తిరుపతిలోని ఎస్‌ఎస్‌డి కౌంటర్ల వద్ద, ఫుట్‌పాత్ మార్గంలో కూడా బందోబస్తు ఏర్పాటు చేయడంపై సుదీర్ఘంగా చర్చించినట్లు వివరించారు. అంతకుముందు అదనపు ఈవో, జిల్లా ఎస్పీతో కలిసి పరకామణి భవనం పక్కన ఉన్న ఖాళీ ప్రాంతం, శ్రీవారి సేవాసదన్ ముందు, మాతశ్రీ తరిగొండ వెంగమాంబ బందావనం సమీపంలో ఉన్న పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. తరువాత ఏటిసి వద్ద క్యూలైన్లు, ప్రవేశ మార్గాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో లోకనాథం, విజివో సురేంద్ర పాల్గొన్నారు

మా ప్రమేయం లేకుండా పన్ను మార్చేశారు

గ్రామ సభలో బాధితుల వినతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తమ ప్రమేయం లేకుండా మంగళం గ్రామపంచాయతీ కష్ణవేణి యాదవ్ కాలనీలో తమ స్వాధీన అనుభవంలోని ఇళ్లకు సంబంధించి ఇంటి పన్నును మార్చి విక్రయ దరఖాస్తు పత్రాలను సష్టించి ఆస్తిని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని తిరుపతి ఎస్వీ నగర్ కు చెందిన పూల రాజేశ్వరి పంచాయతీ కార్యదర్శి లావణ్యకు మంగళం పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. 2023 డిసెంబర్ నెలలో, 2024 జనవరిలో కష్ణవేణి యాదవ్ కాలనీలోని 4-306, 4-307 ఇళ్లకు సంబంధించి పన్నులు మార్చారని తెలిపారు. తమ మతిస్థిమితం లేని కుమారుడు గంగాధర్ ఇళ్ల డాక్యుమెంట్లను తీసుకెళ్లి ఎవరికో ఇచ్చేశాడని, వారు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు చెప్పారు. హక్కుదారులమైన తమ సంతకాలు లేకుండా పంచాయతీ కార్యాలయంలో పన్నులు ఎలా మార్చారని కార్యదర్శిని ప్రశ్నించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి లావణ్య స్పందించి అప్పట్లో ఉన్న కార్యదర్శి హయాంలో ఇది జరిగిందని, డాక్యుమెంట్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలానే మంగళం పరిధిలోని న్యూ మంగళం, తిరుమల నగర్, సప్తగిరి కాలనీ, రణదీరపురం గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో సర్పంచులు వీరమ్మ, వకుళ, నాగభూషణమ్మ, లీలావతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

తొట్టంబేడులో..

రెవెన్యూ సదస్సుకు హాజరుకాని అధికారులు

వరదయ్యపాలెం : గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో మేజర్ పంచాయతీ అభివృద్ధిపై దృష్టి సారించాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్‌కుమార్ అన్నారు. వరదయ్యపాలెం గ్రామపంచాయతీలో చెరువు ఆక్రమణ, గోవర్ధనపురం మారేడు కాల్వ,పంట కాల్వలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా గల ఆక్రమణలపై తహశీల్దార్ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే ఇరిగేషన్, దేవాదాయ, విద్యుత్, పోలీసు, ఆర్ అండ్ బి, మండల పరిషత్ శాఖల నుంచి అధికారులు ఎవరూ రెవెన్యూ సదస్సుకు హాజరుకాకపోవడం పలు విమర్శలకు తావిచ్చింది.

ఎస్‌బిఆర్ పురంలో ఆర్డీవో పర్యటన

పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం ఎస్‌బిఆర్‌పురం డంపింగ్‌యార్డుకు, దళిత స్మశాన వాటికలకు కేటాయించిన ప్రభుత్వ భూములను ఆర్డీవో రామ్మోహన్, ఎంఆర్‌ఒ జరీనా, డిప్యూటి ఎంఆర్‌ఒ సుధీర్ గురువారంపరిశీలించారు. సర్పంచి మణిరాజు సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీలో దాదాపు వందేళ్లుగా స్మశానం లేని పాత ఎస్టీ కాలనీకి స్మశాన వాటికను మంజూరు చేయాలంటూ ఎస్టీ కాలనీ ప్రజలు అర్జీ సమర్పించారు. న్యాస్థాన తుది తీర్పుతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

భూ సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం : జేసీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రెవెన్యూ సదస్సులో వచ్చే భూ సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ స్పష్టం చేశారు. గురువారం ఆయన తొట్టంబేడు మండలంలోని పెద్ద కనపర్తి, రౌతు సూరమాల గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్నారు. ముందుగా పెద్ద కనపర్తి లో నిర్వహించిన సదస్సులో ఆరుగురు రైతులిచ్చిన భూ సమస్యలను నేరుగా తన లాగిన్ కు మార్చుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెద్దకనపర్తి పిల్లమేడు మధ్యలో ఉన్న ఓ కాలువ వివాదాన్ని కూడా పరిష్కరించి రైతులకు మేలు చేకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రౌతు సూరమాల ప్రాంతంలో ఏపీఐసీసీ భూములను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, తహశీల్దార్ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మా భూమిని మాకు అప్పగించాలి: గిరిజ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎక్స్ సర్వీస్మెన్ కోటాలో తన తండ్రి ఏలుమలైకు 1948లో చంద్రగిరి తాలూకా రెవెన్యూ అధికారి వారిచే తిరుపతి అర్బన్ మండలం తిమ్మినాయుడుపాలెం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 21/2 లో మూడు ఎకరాల 36 సెంట్లు భూమిని కేటాయించారని, నేడు ఆ భూమిపై రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎలుమలై కుమార్తె గిరిజ వాపోయారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 1983 వరకు సదరు భూమి అడంగల్ ఖాతాలో కూడా గిరిజ తన భర్త భగవాన్ ల పేరుతోనే ఉందన్నారు. తమ స్వాధీన అనుభవంలోని స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేశారని, తమ భూమిని తమకు అప్పగించాలని గత తొమ్మిది నెలలుగా రెవెన్యూ అధికారులను, జిల్లా కలెక్టర్ ను కలిసి అర్జీలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు వినతలు ఇచ్చామన్నారు. తమ భూమిని వెంకట నరసరాజు, సూర్య కుమారి, అత్తిరాల శ్రీనివాసులు నాయుడు, ఎం.శ్రీనివాసులు రెడ్డి, మొగల్ అక్రమ్ బేగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు ఆక్రమించారని, ఇకనైనా ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారులు తమ భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో విజయ్ కుమార్, ముని, ప్రసన్నకుమారి, తంగరాజు పాల్గొన్నారు.

మౌర్యకు తుడా ఈఈ శుభాకాంక్షలు

తిరుపతి టౌన్ : తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రవీంద్రయ్య వీసీ ఎన్.మౌర్యకు ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా పలువురు తుడా అధికారులు, సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామచంద్రాపురం (చంద్రగిరి) : మాజీ శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ చిత్రాలతో కూడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి రూపొందించారు. ఈ క్యాలెండర్‌ను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తుమ్మలగుంటలో తన ఇంటి వద్ద గురువారం ఆవిష్కరించారు. బి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలు, ఆశయాలతో, యువత, విద్యార్థి ఉన్నత భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని కోరారు. ఇందుకు అవసరమైన అన్ని విధాలుగా అండగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటారని తెలిపారు. నాయకులు మోహన్ రెడ్డి, భూపాల్ , రాజశేఖర్ రెడ్డి, రవి, ఓం ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

కూటమి హామీలను నిలబెట్టుకోవాలి : సిపిఐ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఎండి రవి అధ్యక్షతన నగర కార్యవర్గ సమావేశం జరిగింది. పి.మురళి మాట్లాడుతూ నిరుపేదల నుంచి ఇళ్లకోసం అర్జీలను సేకరించి, ఆర్డీవో కార్యాలయం వద్ద 9న ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. విశ్వనాథ్, కెవై రాజా, రాధాక్రిష్ణ పాల్గొన్నారు. అంతకుముందు సిపిఐ జాతీయ నేత కామ్రేడ్ ఎబి బర్దన్ 9వ వర్ధంతి పురస్కరించుకుని నివాళి అర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు పాల్గొన్నారు. పిచ్చాటూరు మండల కేంద్రంలో సిపిఐ శత వార్షికోత్సవ జెండాను ఎగురవేసినట్లు సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్నిరాజ్ తెలిపారు.

ఎంఎల్ఎ నివాళి

పిచ్చాటూరు : మండలంలోని రాజానగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత రవి మాతమూర్తి రోశమ్మ మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం మధ్యాహ్నం రాజానగరం గ్రామానికి చేరుకుని రోశమ్మ భౌతిక కాయానికి నివాళి అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి, ఏఎంసీ మాజీ చైర్మన్ డీ.ఇలంగోవన్ రెడ్డి, టిడిపి నేత గిరి నాయుడు పాల్గొన్నారు.

తులసిముని కుటుంబానికి ప్రగాఢ సంతాపం

పిచ్చాటూరు : నారాయణవనం మండలానికి చెందిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తులసిముని అనారోగ్యంతో మృతిచెందారు. వైసిపి నాయకులు కిరణ్‌కుమార్, అశోక్, ముని, గోవందస్వామిలు తులసిముని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

దొరవారిసత్రంలో...ఏకొల్లు గ్రామంలో జరిగిన కర్మక్రియలకు మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం హాజరయ్యారు. ఏకొల్లు పంచాయతీ మాజీ సర్పంచి కృష్ణమూర్తి తల్లి యాగాని నాగమ్మ (78) కర్మక్రియలను గురువారం స్వగృహంలో నిర్వహించారు. కుమారులు యాగాని మల్లికార్జునరావు, కృష్ణమూర్తి, రఘురామయ్య, చలపతిలను పరామర్శించారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వెంకటగిరి : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ అందజేశారు.

పండగ పూటైనా జీతాలివ్వండి : ఎఐటియుసి

పిచ్చాటూరు : మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీసం పండగ పూటైనా జీతాలివ్వాలని ఎఐటియుసి నాయకులు చిన్నిరాజ్ డిమాండ్‌చేశారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యాన్ని కాపాడుతూ, చెత్తాచెదారాన్ని, మలమూత్రాలను శుభ్రపరచి ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న స్వచ్ఛభారత్ పంచాయతీ కార్మికులకు నెలల తరబడి జీతాలివ్వకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అన్నాదొరై పాల్గొన్నారు.

తిరుమలలో వాహన తనిఖీలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో డిసెంబర్ 31 రాత్రి ట్రాఫిక్ పోలీసులు జిఎన్‌సి టోల్‌గేటు వద్ద రాత్రి 10 గంటల నుంచి వాహనాలను తనిఖీ చేశారు. అందులో ఇద్దరు సుమో డ్రైవర్లు అతి వేగంగా అజాగ్రత్తగా వస్తుండటాన్ని గమనించి బ్రీత్ అనలైర్ ద్వారా చెక్ చేయగా తాగి వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. తిరుమల ట్రాఫిక్ పోలీసు స్టేషన్లో వీరిపై కేసు నమోదు చేశామని, తిరుమలకు ఆ వాహనాలను శాశ్వతంగా రాకుండా చేశామన్నారు. తిరుమలకు ఎవరైనా మందు తాగి వచ్చిన ఎడల కఠిన చర్యలు విధించబడతాయని హెచ్చరించారు.

పేదలకు చీరలు పంపిణీ

గూడూరు టౌన్ : పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఐదో వార్షికోత్సవం సందర్భంగా బాలాజీ నగర్‌లో ప్రగతి ఆఫీస్ నందు అన్నంగి రమణయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు అన్నంగి భాస్కర్ రావు(అర్చన భాస్కర్) సహకారంతో 50 మంది మహిళలకు చీరలు, వెజిటబుల్ బిర్యాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 12 వ తేదీ వరకు సంస్థ వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు పయ్యావుల మురళి నాయుడు పాల్గొన్నారు.

ఎస్వీయూలో నేటి నుంచి పీజీ సెమిస్టర్ పరీక్షలు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత నెల 30వ తేదీ నుంచి జరగవలసిన ఎస్వీయూ పీజీ మొదటి సంవత్సరం పరీక్షలను అనివార్య కారణాలవల్ల మూడో తేదీకి వాయిదా వేయడం జరిగింది. శుక్రవారం నుంచి ఎస్వీయు పరిధిలోని అన్ని పీజీ సెంటర్లలో, యూనివర్సిటీ కాలేజీలలో పిజి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఈ పరీక్షల్లో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్, సీటింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని పరీక్షల నియంత్రణ అధికారి, పరీక్షల డీన్ దామ్లా నాయక్, ఆచార్య కిషోర్ వెల్లడించారు. గతంలో పరీక్షా కేంద్రాలలో చరవాణిలు పెట్టుకొని మాస్ కాపీయింగ్కు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వచ్చాయని ఆయా సెంటర్లపై ప్రత్యేకమైన నిఘా ఉంచి పోలీసు భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గత పరీక్షల్లో సెల్ ఫోన్లో కాపీ కొడుతూ పట్టుబడిన విద్యార్థి ఇన్విజిలేటర్ ను అవమానకరంగా దూషించి పరీక్ష కేంద్రం నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. దీనిపై వర్సిటీ ఉన్నతాధికారులు ఇటువంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశామని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు వర్సిటీ యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉందని వెల్లడించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు చక్కగా చదువుకొని పద్ధతిగా రాయాలని, ఎటువంటి కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ ని విద్యార్థులు పరీక్షా కేంద్రంలో వ్యతిరేకించిన, అతిక్రమించిన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో 27వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మేట్‌ను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పాలిటెక్నిక్ కాలేజ్ ఇండియాలోని మైనింగ్ కాలేజీల్లో గుర్తింపు పొందడం సంతోషంగా ఉందని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ కాలేజీకి వచ్చే రోడ్డు అధ్వానంగా ఉందని కొత్త రోడ్డు వేయించామని గుర్తు చేశారు. పురుషులతో దీటుగా మహిళలు కూడా క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ,మహిళా అభివద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అనంతరం జరిగిన రన్నింగ్ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ కుమార్ ప్రియా, రవికష్ణ, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్ పాల్గొన్నారు .

పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు తోడ్పాటివ్వాలి

రామచంద్రాపురం: ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు కషి చేయాలని, తల్లిదండ్రుల పాత్ర కీలకమని మండల అబ్జర్వర్, సమగ్ర శిక్ష ఏపీవో రుక్మాంగద అన్నారు. స్థానిక కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు, జయవేలు ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే తల్లిదండ్రుల కమిటీ సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజన నాణ్యతను తల్లిదండ్రుల కమిటీ విధిగా పర్యవేక్షించాలని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల సరైన పర్యవేక్షణ లేకుంటే సెల్ ఫోన్ వినియోగానికి బానిసలై చదువు పట్ల ఆసక్తి సన్నగిల్లి ప్రమాదం ఉందన్నారు. అనంతరం ఆర్పిలు హరికుమార్, పీవీఎస్ఎన్ రాజు, గోవిందరాజులు పాఠశాల యాజమాన్య కమిటీ విధులు బాధ్యతలు, బాలల హక్కుల పరిరక్షణ, పాఠశాల అభివద్ధిలో ప్రజల భాగస్వామ్యం పాఠశాల అభివద్ధి ప్రణాళిక, సమకాలీన సమస్యల పై అవగాహన కల్పించారు.

అక్రమంగా స్క్రాప్ తరలిస్తున్న వాహనాలు

స్క్రాప్ అక్రమంగా తరలింపు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అతి తక్కువ ధరకు దక్కించుకున్న వ్యక్తి కొందరి అండదండలతో అక్రమంగా యూనివర్సిటీలో ఉన్నటువంటి స్క్రాప్ టెండర్ లేకుండా, పేపర్ ప్రకటన లేకుండా అమ్మేయడం యూనివర్సిటీ ఆస్తిని కొల్లగొట్టడం అవుతుందని ప్రజాసంఘాల విద్యార్థి నేతలు గురువారం మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు నేతలు భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు కొండ యుగంధర్, రుకేష్, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ నియమ నిబంధనలను పాటించకుండా పత్రికా ప్రకటన గాని, ఈ టెండర్ గాని ప్రకటించకుండా అంతర్గతంగా చర్చలు జరుపుకొని నచ్చిన వ్యక్తులకి టెండర్లు ఇచ్చి యూనివర్సిటీ అధికారులకి ముడుపులు అందితే చాలు అన్నట్టుగా వ్యవహరించి యూనివర్సిటీ ఆస్తిని పూర్తిగా కొల్లగొట్టడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్క్రాప్ టెండర్ రద్దు చేసి విద్యార్థులు, యూనివర్సిటీ అధికారుల సమక్షంలో బహిరంగంగా టెండర్లు వేసి, యూనివర్సిటీ అభివద్ధి కోసం పాటుపడాలని డిమాండ్ చేశారు.


విజయవాడలో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో..

రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం

మండలంలోని కూరపర్తివారిపల్లి పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చంద్రగిరి రజక కార్పొరేషన్ డైరెక్టర్ గా అన్నాసముద్రం మధు, తిరుపతి డైరెక్టర్ గా కరాటే చంద్ర లు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్లుగా విజయవాడలోని బీసీ భవన్లో రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ఆధ్వర్యంలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. తిరుపతి జిల్లా నుంచి మధు, కరాటి చంద్ర అభిమానులు సానుభూతిపరులు విజయవాడకు 200 మందికి పైగా అభిమానులు తరలి వెళ్లి అన్నా సముద్రం మధుకు ,కరాటి చంద్రకు ఘనంగా సత్కరించారు.

విద్యాశక్తి విద్యా పథకం ప్రయోగాత్మకంగా ప్రారంభం

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి)

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఎ.రంగంపేట నుండి మూలపల్లి వరకు ప్రయోగాత్మకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. అందులో భాగంగా ఎ.రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యా శక్తి విద్యా పథకం కింద పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసింది. దీని ద్వారా చెన్నై ఐఐటి విద్యార్థుల నుండి ఇక్కడి విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులు ఐ.ఎఫ్.బి ద్వారా ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థిని, విద్యార్థులకు సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు ఇంగ్లీష్, సైన్స్, గణితంపాఠ్యాంశాలపై బోధించడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నదే పులివర్తి నాని ఆశయమని డీఈవో కె.వి.ఎన్. కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఈ.ఓ. బాలాజీ, ఎం.ఈ.ఓ.భాస్కర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

హిమజ డిగ్రీ కాలేజీలో స్కిల్ కోర్స్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

పట్టణంలోని హిమజ డిగ్రీ కాలేజీలో కమ్యూనికేషన్ ఎంప్లాయి స్కిల్ కోర్సులను ఎంపిఎస్ఎండిసి ఆధ్వర్యంలో నాంది ఫౌండేషన్ వారు ప్రారంభించారు. ఈ తరగతులు వారం రోజుల పాటు 8వ తేదీ వరకు జరగనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.లోకనాథం తెలిపారు. విద్యార్థులు అకడమిక్ ప్రతిభతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకుని కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు దక్కించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాందీ ఫౌండేషన్ ట్రైనర్ శరత్‌బాబు, వైస్‌ప్రిన్సిపాల్ పురుషోత్తమరాజు, కోఆర్డినేటర్ షేక్ అత్రిన్ పాల్గొన్నారు.



శ్రీవారి ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలను టీటీడీ మాజీ చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి కుప్పాల గిరిధర్ కుమార్ విరాళంగా అందజేశారు. గురువారం తిరుమల క్యాంప్ కార్యాలయంలో టిటిడి అదనపు ఈఓ సి.హెచ్. వెంకయ్య చౌదరిని కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి చెక్కును అందజేశారు. శ్రీవారి ప్రాణదాన ట్రస్ట్ ద్వారా టీటీడీ ఎందరికో విశిష్ట సేవలందిస్తోందనిపేర్కొన్నారు.

క్రైం న్యూస్

కృష్ణాపురంలో చోరీ

ప్రజాశక్తి -దొరవారిసత్రం

మండల పరిధిలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న కృష్ణాపురం గిరిజన కాలనీలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తలుపులకు తాళాలు వేసి ఉన్న మూడు ఇళ్లలో తాళాలను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఆ ఇండ్లలో ఉన్న బీరువాలను పగలగొట్టి వాటిలో ఉన్న 10వేల రూపాయలు నగదు, అరసవరు బంగారు కమ్మలను అపహరించినట్లు గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు కృష్ణాపురం గిరిజన కాలనీలో కాపురం ఉంటున్న విశ్రాంతి ఉద్యోగి తలారి తుపాకుల నాగరాజు జనవరి ఒకటవ తేదీన బుధవారం ప్రభుత్వం అందిస్తున్న వద్ధాప్య పింఛన్ కొరకు అతను భార్య రావణమ్మను తీసుకొని తడకు వెళ్లి పింఛన్ తీసుకొని అక్కడే ఉండగా బుధవారం రాత్రి గుర్తుతెలియని కొందరు నాగరాజు ఇంటికి వేసి ఉన్న తాళాలను పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి పదివేల రూపాయలు నగదు అరసవర బంగారు కమ్మలను తీసుకొని వెళ్ళినట్లు నాగరాజు తెలిపారు. ఇదే క్రమంలో పక్కనే ఉన్న మరొక ఇంటిని కూడా తలుపులు వేసి ఉంటే తాళాలు పగలగొట్టి బీరువాను పగలగొట్టారు. అయితే అందులో ఏమి తీసినట్లుగా ఆరోపణలు లేవు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటనా స్థలాలను పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని, త్వరలో దొంగతనానికి పాల్పడిన వారిని పట్టుకుంటామని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. అయితే అదే సమయంలో దొరవారిసత్రం గ్రామంలోనూ కొన్ని ఇళ్లలో చోరీకి ప్రయత్నాలు చేసినట్లుగా దొరవారిసత్రం గ్రామస్తులు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ జనవరి ఫస్ట్ రాత్రి ఈ చోరీలు జరగడంతో ఈ చోరీలకు పాల్పడినవారు స్థానికుల? లేక మందు బాబుల? బయటవారా? అన్న విషయం తెలియడం లేదు. గ్రామస్తులు మాత్రం భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీవారి మెట్టు వద్ద స్మగ్లర్ల అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

శేషాచలం అటవీ పరిధి శ్రీవారి మెట్టు ప్రాంతంలో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టి.విష్ణువర్ధన్ కుమార్ బందం బుధవారం చంద్రగిరి మండలం, బాకరాపేట రేంజిలోని నాగపట్ల బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టారన్నారు. శ్రీవారిమెట్టుకు పడమర వైపుకు చేరుకోగా ముగ్గురు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారన్నారు. వారిని చుట్టుముట్టి లొంగి పోవాలని హెచ్చరికలు చేయడంతో ఎర్రచందనం దుంగను పడేసి పారిపోయారన్నారు. దీనిపై టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా నిషేధిత అటవీ ప్రాంతంలో మరికొంతమంది స్మగ్లర్లు నక్కి ఉండాలని సమాచారం రావడంతో, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బందం గాలింపు చర్యలు చేపట్టిందన్నారు.

వంద పడకలుగా తిరుపతి ఈఎస్ఐ అప్‌గ్రేడ్

ప్రజాశక్తి - తిరుపతి సిటి రాయలసీమ జిల్లాల్లోని కార్మికులకు ఉపయోగకరంగా ఉండి, 15ఏళ్లుగా కలగా ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రి 50 పడకల నుంచి వంద పడకలకు పెంచుతూ గురువారం రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబుకు సూపరింటెండెంట్ ఎం.శ్యాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.


క్యాబినెట్ నిర్ణయంతో ఈఎస్ఐ ఆస్పత్రికి మహర్దశ

తిరుమలలోనూ 'తగ్గేదేలే'..

బరితెగించిన ఎర్రచందనం స్మగ్లర్లు శిలాతోరణం వద్ద పట్టుబడ్డ ఎర్రచందనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం), తిరుమల:

శేషాచలం అడవుల నుండి దశాబ్దాలుగా ఎర్రచందనం దుంగలను అక్రమ మార్గంలో దోచుకెళ్తున్న స్మగ్లర్లు ఎక్కడైనా సరే తగ్గేదేలే అన్న పుష్ప సినిమాలోలా రెచ్చిపోతున్నారు. మూడంచెల భద్రత ఉండే తిరుమలలో ఎర్రచందనం స్మగ్లర్లు రెచ్చిపోయి మితిమీరిన వేగంతో వెళ్తున్న వారిని అటవీశాఖ అధికారులు అడ్డుకట్ట వేశారు. ముందస్తు సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు నిర్వహించిన వాహన తనిఖీలలో తిరుమలలోని శిలాతోరణం వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా వేగంగా వస్తున్న కారును ఆపడానికి అటవీ శాఖ సిబ్బంది బందం ప్రయత్నించింది. అటవీశాఖ సిబ్బందిని చూడగానే వేగంగా ఎర్రచందనం లోడుతో వస్తున్న కారు డ్రైవర్ పారిపోవడానికి ప్రయత్నించాడు. చాకచక్యంగా వ్యవహరించిన అటవీశాఖ సిబ్బంది కారు తో సహా కారు డ్రైవర్ ను, ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని తిరుపతి కపిలతీర్థం వద్ద ఉన్న అటవీశాఖ కార్యాలయం వద్దకు తీసుకువచ్చారు. శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్ (ఎస్వియన్పి) రేంజ్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు శేషాచలం అడవి నుండి తిరుమల వైపుగా ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు డిఆర్ఓ స్వప్నకుమారి, ఎఫ్బిఓ మురళి, ప్రొడక్షన్ వాచర్స్ ఆధ్వర్యంలో తిరుమలలోని శిలాతోరణం వద్ద వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేఏ 19 ఏంఏ 3234 గల వాహనం అతివేగంగా రావడంతో వాహనాన్ని ఆపే ప్రయత్నం చేశామన్నారు. ఆ వాహనంలో మార్కెట్ లో 21 లక్షల విలువైన 536 కేజీల 20 ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి అన్నారు. కారు నడిపిన తమిళనాడు రాష్ట్రం విల్లుపురంకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు.

IN THE COURT OF THE II ADDL., JUNIOR CIVIL JUDGE, TIRUPATI
I.A.NO. 83 OF 2024
O.S.NO. 1004 OF 2022

Between:
V.Srimathi ...Petitioner/ Plaintiff
And:
A.Jamuna and others ...Respondents/ Defendants

NOTICE TO RESPONDENTS Nos. 8, 10 AND 12

To
R8. Marupudi Nirupama,
W/o M.Rajendra Naidu, r/at D.No.10-169/A, Maruthi Nagar,Tirupati.
R10. Dubasi Praveen,
S/o D.Subramanyam,
r/at D.No.3/73,Matha Street, Kothapeta, Chandragiri,Tirupati.
R12. Chintarpa Govinda Reddy,
S/o C.Bontha Reddy,r/at D.No.23-8-48/6, Bandaru Anjaneya Colony,Tirupati.

Sir/Madam, It is hereby brought to your notice that the above named Petitioner/ plaintiff filed above petition.The petition is posted for your appearance of **22-01-2025**, so that you are hereby ordered to appear before the Court on **22-01-2025** at about **10.30 A.M.** either in person or through pleader and answer the said petition, failing which the matter will be heard and determined in your absence.
(B.O.)

Sd/- C.K.RAGHU
ADVOCATE FOR PETITIONER